# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 232 | వరంగల్ | బుధవారం, 10 జూన్ 2026 | పేజీలు : 02




# బీఆర్ఎస్, బీజేపీలపై డిప్యూటీ సీఎం ఆగ్రహం

- పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పులపాలు చేశారు
- రాష్ట్రం కొంటున్న ధాన్యాన్ని కేంద్రం ఎఫ్‌సీఐ ద్వారా ఎందుకు కొనడం లేదు..?
- నిరంతరం ప్రజల కోసమే పనిచేసే ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం'...
- స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధికి రూ. 60 కోట్లతో విద్యుత్ పనులు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై రైతులను, ప్రజలను వంచిస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం పల్లగుట్ట గ్రామంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రసంగించారు. తమ ప్రభుత్వం చేస్తోన్న రికార్డు స్థాయి ధాన్యపు కొనుగోళ్లు, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని నిప్పులు చెరిగారు.రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేసి.. రాష్ట్రాన్ని దోపిడీ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర సంపదను, వనరులను విచ్చలవిడిగా దోపిడీ చేసిందని భట్టి విక్రమార్క ఆరోపించారు. "ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచేసి వెళ్లారు. ఆ పాపానికి ఇప్పుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏటా రూ. 76 వేల కోట్ల రూపాయలను అసలు, వడ్డీల రూపంలో బ్యాంకులకు కట్టాల్సి వస్తోంది. ఆ అప్పులే లేకపోయి ఉంటే ఈ రూ. 76 వేల కోట్లను ప్రజల సంక్షేమానికి అందించి రాష్ట్ర దశ, దిశ మార్చేవాళ్లం" అని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల సొమ్మంతా గత పాలకుల ఇళ్లకే పోయిందని, అందుకే పదేళ్లలో పేదలకు సన్నబియ్యం గానీ, ఇందిరమ్మ ఇళ్లు గానీ ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు.పదేళ్ల పాటు ఉచిత కరెంట్ ఇస్తున్నామని బీఆర్ఎస్ నేతలు గప్పాలు కొట్టుకున్నారే తప్ప, డిస్కంలకు సకాలంలో బిల్లులు



చెల్లించకుండా వాటిని అప్పుల పాలు చేశారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. "మీరు చేసిన తప్పుల వల్ల డిస్కంలు ఆదాయం లేక, క్వాలిటీ పవర్ ఇవ్వలేక ఇబ్బంది పడ్డాయి. కానీ, మా ప్రభుత్వం వచ్చాక రైతులు కట్టాల్సిన రూ. 14 వేల కోట్లను, పేదల ఉచిత కరెంట్ (గృహజ్యోతి) బిల్లు రూ. 5 వేల కోట్లను.. మొత్తంగా రూ. 19 వేల కోట్లను ప్రతి నెల ఆర్థిక శాఖ ద్వారా నేరుగా డిస్కంలకు చెల్లిస్తూ క్వాలిటీ పవర్ ఇస్తున్నాం. దీనిపై కూడా అభాండాలు వేయడం బీఆర్ఎస్ దిగజారుడుతనానికి నిదర్శనం" అని స్పష్టం చేశారు."ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని మా క్యాబినెట్ రోజుకు 18 గంటలు ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తుంటే.. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీష్‌రావు కేవలం వార్తల్లో ఉండటం కోసం రోజుకొక అబద్ధపు వార్తను సృష్టిస్తున్నారు. గాలి కబుర్లు పోగేసి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుతున్నారు. అధికారం పోయిందనే తట్టుకోలేక కట్టుకథలు అల్లుతున్నారు" అని హరీష్ రావుపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

### స్థానిక సమస్యలపై సానుకూల స్పందన

సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరిన పలు అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మామిడాల యశస్విని రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, కోఆపరేటివ్ చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## శ్వేతకు ఘనంగా సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన చిట్యాల శ్వేతకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మహిళా కమిషనర్ సభ్యురాలిగా నియమించి నందుకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ వారి స్వగృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించారు.



# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- **15 లక్షల తో సొంత నిధులతో ఏర్పాటు చేసిన పటాన్‌చెరు ఎంఎల్ఎస్ పాయింట్ వే బ్రిడ్జి ప్రారంభం..**
- **త్వరలో సంగారెడ్డి, జహీరాబాద్, నర్సాపూర్ లోనూ వే బ్రిడ్జిలు ఏర్పాటు**
- **పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పాలకుర్తి వాణి, పటాన్‌చెరు :** రేషన్ డీలర్ల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చె రు శాసన సభ్యులు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.స్టాక్ పాయింట్లో ధాన్యం తూకం వేసే సమయంలో డీలర్లు నష్టపోవద్దన్న లక్ష్యంతో పటాన్చెరులోని ఎంఎల్ఎస్ పాయింట్ లో 15 లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటుచే సిన వే బ్రిడ్జి ను మంగళవారం పటాన్చెరు ఎమ్మె ల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలతో సత్సంబంధాలు కలిగిన రేషన్ డీలర్లు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. స్టాక్ పాయింట్లలో వే బ్రిడ్జి లేకపోవడం మూలంగా ధాన్యం ధూపం వేసే సమయంలో ప్రతిసారి నష్టపోతున్నామని గతంలో రేషన్ డీలర్లు తన దృష్టికి తీసుకునే రావడం జరిగిందని.. వెంటనే సొంత నిధులు కేటాయించి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వాలు చేయాల్సిన పని తాను చేయడం జరిగిందని గుర్తు చేశారు. అతి త్వరలో సంగారెడ్డి, జహీరాబాద్, నర్సాపూర్ స్టాక్ పా యింట్లలోనూ వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డీలర్లు కోరగా.. వచ్చే రెండు వారాల్లో బ్రిడ్జి ల ఏర్పా టునకు శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఎంఎల్ఎస్ పా యింట్లలో వే బ్రిడ్జి లు ఏర్పాటు చేసి రేషన్ డీలర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అతి త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రేషన్ డీలర్ల సంక్షేమం కోసం 15 లక్షల రూపాయలు సొంత నిధులతో వే బ్రిడ్జి ఏర్పాటు చేసిన ఘనత. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు ప్రశంసించారు. తమ సంక్షేమం ఆర్థిక అభ్యున్నత కోసం అహర్నిశలు కృషి చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ సిద్ధం

- **ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీడీ హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం**
- **పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి నియోజ కవర్గం లో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాలలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అతి త్వరలో అర్హులైన లబ్ధి దారులకు పంపిణీ చేయాలని అధికారులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్మిరెడ్డి ఆదేశించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నిజమైన అర్హులను గుర్తించి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఇళ్ల పంపిణీ విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి మండలంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను వేగవంతంగా పరిష్కరిం చాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు త్వరి తగతిన చేరేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావే శంలో హౌసింగ్ శాఖ అధికారులు, ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో భారీ వర్షం

**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** హైదరాబాదులో మంగళవారం భారీ వర్షం పడింది. ముఖ్యంగా మాదాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. నాళాలు ఉప్పొంగి ప్రవహించాయి. రోడ్లు చెరువులను తలపించాయి. వర్షంలో వా హనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. విపరీతమైన ట్రాఫిక్ లో ఇరుక్కున్నారు. ఐటి ఉద్యోగులతో పాటు, పలు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు నానా ఇబ్బందులు పడ్డారు. ఆఫీస్ నుండి తిరుగు ప్రయాణంలో వర్షంలో రవాణా వారికి కష్టంగా మారింది. గంటల తరబడి రహదారిపై జలమయమైన మురికి నీళ్లలో వారి ప్రయాణము అంతా,కాదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు జోక్యం చేసుకుని వర్షాలు పడ్డప్పుడు వరద నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు చేపట్టాలని ఐటి ఉద్యోగులు కోరుతున్నారు.





## ఎల్లమ్మ గుడిలో అధిక జేష్ఠ మాసం పూజలు



**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో ఉన్న బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడిలో అధిక జేష్ఠ మాసంను పురస్క రించుకొని మహిళలు కుంకుమార్చనలు, పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి మారుపాక శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ హిందూ పంచాంగం ప్రకారం 32 నెలలకు ఒకసారి అధిక మాసం వస్తుందని ఈ మాసంలో ఆరాధనలు జపం పారాయణం ఉపవాసాలు దానధర్మాలు చేయడం వల్ల రెట్టింపు ఫలితాలు సిద్ధిస్తాయని అన్నారు. పితృదేవతలకు మోక్షం కలిగి దోషాలు పారదోలుతా యని వంశం అభివృద్ధి చెందుతాయనే సంకల్పంతో అన్ని 33 రకాల ఫలాలు, పుష్పాలు, నైవేద్యాలు, వస్త్రాలతో పూజా కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో లగిశెట్టి పద్మావతి, దూడల శోభారాణి, లోనే మంజుల, దోసపాటి శ్రీలక్ష్మి, పోగుల కవిత,యనగందుల రేణుక, అయిత రమాదేవి, బొడ్డు లక్ష్మి, రాంపురం అనిత, కొలనుపాక సునీత, అయిత కళావతి, వేమల్ల సువర్ణ, బండోజు సరళ, సంబోజు జ్యోతి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341